విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 13, ఆగస్టు -2025 4 పేజీలు

చంద్రబాబు చిత్రపటానికి నాయి బ్రాహ్మణులు పాలాభిషేకం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను, ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా మంగళవారం, సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో, స్థానిక నర్తకి సెంటర్ కూడలీ ప్రాంతంలో, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి కూరుకు పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, చంచల్ బాబు యాదవ్, కప్పిరి శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి, నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు తాళ్లూరు రాము తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితులకు బాసటగా నెల్లూరు అపోలోలో 24/7 కాల్ సెంటర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశంలో క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు సామాజిక బాధ్యతగా అపోలో హాస్పిటల్స్ సంస్థ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ స్పష్టం చేశారు. క్యాన్సర్ రోగులకు అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు వైద్య సహాయం కోసం దేశంలో మొట్ట మొదటి సారిగా అపోలో హాస్పిటల్స్ సంస్థ క్యాన్సర్ కేర్ హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసిందన్నారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో బుధవారం క్యాన్సర్ కేర్ హెల్ప్ లైన్ సెంటర్ ను సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జివివి ప్రసాద్, ఆంకాలజీ ఫిజీషియన్ డాక్టర్ హరిత, నెల్లూరు అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజుతో కలిసి డాక్టర్ శ్రీరామ్ సతీష్ ప్రారంభించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రీరామ్ సతీష్ తో పాటూ ఆంకాలజీ వైద్య బృందం మాట్లాడారు. క్యాన్సర్ రోగులకు ఆరోగ్య పరంగా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు వారికి బాసటగా నిలిచేందుకు అపోలో సంస్థ క్యాన్సర్ కేర్ హెల్ప్ లైన్ సెంటర్ ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమలో అపోలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విఎస్‌యూలో యాంటీ ర్యాగింగ్ డే

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత, వెంకటచలం ఎస్ఐ ఎం. ఆంజనేయులు హాజరయ్యారు. రిజిస్ట్రార్ డా. కె. సునీత మాట్లాడుతూ, "మా విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ ఫ్రీ కాంపస్ ఈ సౌహార్ద వాతావరణం యథావిధిగా కొనసాగేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి. ర్యాగింగ్ అనేది కేవలం చట్టపరమైన నేరమే కాకుండా బాధితులపై మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతుంది" అని తెలిపారు. విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సహకార భావనలో కూడా ముందుండాలని సూచించారు. "విద్యాసంస్థ ప్రతిష్ట మన అందరి చేతుల్లో ఉంది. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండి స్నేహపూర్వక సంబం ధాలను పెంపొందించాలని,

2 లో

రైతాంగ సమస్యలపై 18న చలో కరేడు : రైతుసంఘం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆగస్టు 18 చలో కరేడ్ రైతాంగ సమస్యల పైన పిలుపిచ్చిన రైతు సంఘాల నాయకులు.మంగళవారం సంతపేట లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షానవాజ్, గంగపట్నం రమణయ్యలు మాట్లాడుతూ కరేడ్ భూ సేకరణ చట్ట విరుద్ధం ఇండోసెల్ కంపెనీకి భూములు కట్టబెట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రైతులు వ్యతిరేకిస్తున్నారని కరేడులో రెండుసార్లు గ్రామసభలు నిర్వహించారు. ఈ రెండుసార్లు నిర్వహించిన సభల్లో రైతులు ముక్తకంఠంగా తమ భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అయితే అధికార పార్టీ నాయకులు కొంతమంది రైతులని మభ్యపెట్టి రైతులు భూములు స్వచ్ఛంద వేస్తున్నారని చెప్పేసి దుష్ప్రచారం చేయడం సబబు కాదని అన్నారు. ఈ నెల 18వ తేదీ రైతులు చలో కరేడు కార్యక్రమంలోఅధిక సంఖ్యలో రైతులుపాల్గొంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నందయ్య, మహిళా సంఘం నాయకురాలు శిరీష, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు,చెన్నయ్య పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలను తొలగించండి : కమిషనర్ వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను గుర్తించి యజమానులకు హెచ్చరికలను జారీ చేసి తొలగించేలా చర్యలను చేపట్టాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక శోధన్ నగర్, శివగిరి కాలనీ, జాకీర్ హుస్సేన్ నగర్, మైపాడు గేట్ సెంటర్, రంగనాయకులపేట పినాకిని పార్క్ తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు.రోడ్లను ఆక్రమిస్తూ డ్రైను కాలువలపై ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. రోడ్డు మార్జిన్ దాటి డ్రైన్ కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా నిలిచే అన్ని నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం స్థానిక మైపాడు గేటు సెంటర్ వద్ద జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ వెండర్ ప్రాజెక్టు పనుల పురోగతిని కమిషనర్ పర్యవేక్షించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనల మేరకు రూపొందుతున్న ప్రాజెక్ట్ ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోపు వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మాజీ మేయర్ ఎన్. భాను శ్రీ , ఈ.ఈ రహంతు జానీ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే కాలమే సమాధానం చెబుతుంది :ఎమ్మెల్యే ఇంటూరి

-రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు

-కందుకూరులో డంపింగ్ యార్డ్

-చెత్త రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు : అభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నించడం సిగ్గుచేటని, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, వాటిని దాటుకుని కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాంటి కుట్రదారులందరికీ కాలమే తప్పక సమాధానం చెబుతుందని వ్యాఖ్యానించారు. కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం ఉదయం ఘన వ్యర్థాల బయోమైనింగ్ చెత్త శుద్ధీకరణ ప్రక్రియను ఇంటూరి నాగేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు... ఎన్నో దశాబ్దాలుగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు. ఘన వ్యర్థాల బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను రీసైక్లింగ్ చేసి, త్వరలోనే ఇక్కడ నుంచి చెత్తను పూర్తిగా తీసివేసేలా పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు..వైసిపి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య గురించి అసలు పట్టించుకోలేదని, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నా వారికి జాలి కలగలేదని నాగేశ్వరరావు విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇంటింటికి తాను వెళ్లినప్పుడు ప్రజలు డంపింగ్ యార్డ్ సమస్య గురించి చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపుతానని అప్పుడే హామీ ఇచ్చానన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు వచ్చినప్పుడు కూడా ఇదే సమస్యపై హామీ ఇచ్చారని ఎమ్మెల్యే నాగేశ్వరావు గుర్తు చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెత్త రీసైక్లింగ్ కార్యక్రమం వేగంగా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 120 మున్సిపాలిటీ లో మొదటిగా 40 మున్సిపాలిటీల్లో ఈ చెత్త శుద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించారని, వాటిలో కందుకూరు కూడా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పురపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణకి కందుకూరు పట్టణ ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు... ఎవరెన్ని అవంతరాలు సృష్టించినా కందుకూరు పట్టణంలో అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ప్రజలే తమకు సుప్రీమ్ అని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లిందని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చామని అన్నారు. కందుకూరులో లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, జగన్ పత్రిక సాక్షిలో అసత్యాలు రాయిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీలో ఎంత అభివృద్ధి జరిగిందో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలో ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నె రోశయ్య ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గుర్రం మాల్యాద్రి,, తానికొండ శ్రీను, , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ భాషా, మహర్షి శ్రీను, గడ్డం మాలకొండయ్య, సవిడిబోయిన వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

విఎస్‌యూలో యాంటీ ర్యాగింగ్ డే

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ఉంటే విభాగాధిపతులు, అధ్యాపకులు లేదా యాంటీ ర్యాగింగ్ సెల్‌ను సంప్రదించాలని సూచించారు. ఎస్ఐ ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ, "ర్యాగింగ్ చట్టపరంగా శిక్షార్హమైన నేరం. దీనికి పాల్పడిన వారికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఆర్థిక జరిమానా విధించే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. విజయ మాట్లాడుతూ, ర్యాగింగ్ లేని కాంపస్ వాతావరణం కొనసాగడం విశ్వవిద్యాలయ గౌరవమని పేర్కొన్నారు. కోఆర్డినేటర్ స్టూడెంట్ అఫైర్స్ డా. యం. హనుమారెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ అంటే ఏమిటి, ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలు, దానికి పాల్పడిన వారికి విధించే వివిధ రకాల శిక్షల గురించి వివరించారు. అనంతరం, అందరు విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనారు.

బుడ్డి డ్రైన్ సోమిరెడ్డి పుణ్యమే

విశాలాంధ్ర-ముత్తుకూరు : బుడ్డి డ్రెయిన్ ఏర్పాటు చేసి నెల్లూరు రూరల్ మండలం, ముత్తుకూరు మండలంలోని సుమారు 6,000 ఎకరాల ముంపునకు గురికాకుండా రైతులను కాపాడిన వ్యక్తి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అని ఇదంతా ఆయన పుణ్యం అని బ్రహ్మదేవం రైతులు తెలిపారు. మంగళవారం బుడ్డి డ్రెన్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ బుడ్డిడ్రైన్ మాదరాజు గూడూరు వద్ద నుండి ప్రారంభమై మండలంలోని నేలటూరు వద్ద సముద్రంలో కలుస్తుంది అన్నారు. 1996 మార్చి 10న రైతుల కష్టాలను గమనించిన ఆనాటి మంత్రి, నేడు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టుకు శంకుస్థాపనకై వచ్చిన అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత బుడ్డి డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేయించాడన్నారు. అలాగే కాలువ ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైనటువంటి భద్రత ఏర్పాటు చేయాలని రైతుల కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు కూడా తెలియజేశారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-కావలి : డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణంలో అంతర్జాతీయ యువ జన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ.. ఈ యువ జన దినోత్సవం మొదటి వేడుకగా ఆగస్టు 12వ తేదీ ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ దినోత్సవం యువతల సమస్యల పై అవగాహన పెంపొందించడానికి. విద్యార్థిని విద్యార్థుల హక్కుల కోసం వాదించటానికి, సామాజిక అభివృద్ధిలో వారి చురుకైన భాగస్వామ్యులను ప్రోత్సహించడానికి ఇది మంచి పరిణామం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు, విద్యార్థినీ విద్యార్థులు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.వీ రావు , కళాశాల పరిపాలన శాఖ అధికారి రమేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కావలి: ఆంధ్రప్రదేశ్ సమస్యల పరిష్కారం కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇటీవల న్యూ ఢిల్లీలో ప్రధాని మోడీతో బేటీ జరిపారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి విల్సన్ అన్నారు. మంగళ వారం కావలి బీజేపీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ చీఫ్ మాధవ్ నెల్లూరు జిల్లా పర్యటన విజయ వంతం చేసే నేపథ్యంలో ఆయన కావలి లో మాట్లాడారు. నెల్లూరు లో మాధవ్ పర్యటన విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. నెల్లూరు లోని వేదాయ పాలెంలో లో ఛాయ్ పై చర్చ కార్యక్రమం ఉంటుంది అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ మాల్యాది చెప్పారు. అదే విదంగా నెల్లూరు వి ఆర్ గ్రౌండ్స్ నుండి ర్యాలీ 10 గంటలకు మొదలవుతుంది అన్నారు. తదనంతరం కస్తూరి బా కళా క్షేత్రంలో కార్య కర్తలతో విస్తృత సమావేశం జరుగుతుందన్నారు. కాగా మీడియా సమావేశం లో పాలొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ దగదర్తి ఎయిర్ పోర్ట్ నిర్మాణం, కరేడు భూముల సమస్యలు, రామాయపట్నం పోర్ట్ నిర్వాసితుల పరిహారం భూమి సమస్యలు గురించి మాధవ్‌తో చర్చించి పరిష్కారం దిశగా సాగుతామన్నారు. మీడియా సమావేశం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మందా కిరణ్ కుమార్, భాస్కర్, రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీ కృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వింతా రంగా రెడ్డి, బీజేపీ జిల్లా నాయకురాలు మాదవి, జి.ఎస్. టి కౌన్సిల్ మెంబెర్ అమరా వెంకట సుబ్బారావు, వల్లపు తిరుపతయ్య, మాల్యాద్రి పాల్గొన్నారు.

గోపసాని ప్రసాద్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన గోపసాని ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం ప్రసాద్ నివాసానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అంకభూపాలపురం గ్రామానికి చెందిన 6 కుటుంబాలు కందుకూరు పట్టణ టీడీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు.. ముందుగా పార్టీలో చేరిన ప్రగడ మాలకొండయ్య, ప్రగడ నర్సింగరావు, ప్రగడ మాల్యాద్రి ప్రగడ మాధవ, నారాయణ వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టీడీపీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలియజేశారు. పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతాని కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజక వర్గంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీ పార్టీ రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నామన్నారు. =ఈ కార్యక్రమంలో వలేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-కావలి: డిఎం హెచ్‌ఓ డాక్టర్. పి. బ్రిజిత, కావాలి. ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వహించు నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వం నిబంధనలు పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి ఎం హెచ్ %శ% డాక్టర్.పి. బ్రిజిత హెచ్చరించారు .సోమవారం కావలి పట్టణంలోని సాయి హాస్పిటల్ , డాక్టర్.మాలవిక హాస్పిటల్,డాక్టర్ శ్రీధర్ హాస్పిటల్ లను ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆయా హాస్పిటల్స్ నిర్వహిస్తున్న వివిధ రికార్డులను రోగులకు అందిస్తున్న సేవలను వాటి యొక్క నమోదు రికార్డులను పరిశీలించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ అల్లోపతి క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002కింద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలో డాక్టర్. వెంకటలక్ష్మి,గైనకాలజిస్ట్ ,డాక్టర్. మెగనాథ్, డిప్యూటీ సహాయ అధికారి ఎస్ శివకుమార్ పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-కావలి : రైతు సంఘాల సమైక్య నేత మాలకొండ రెడ్డి రైతులు ఆరుకాలం కష్ట పడి వేరుశనగ పంటను పండించినారు ప్రభుత్వం స్పందించి వారికి గిట్టుబాటు ధరను కల్పించాలని రైతు సంఘాల సమైఖ్య కావలి డివిజన్ నాయకులు ఏం మాలకొండ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కావలి మండలం నడుంపల్లిలో వేరుశనగ పంట పొలాలను పరిశీలించి దిగుబడి తగ్గినదని అందువల్ల ప్రభుత్వం సకాలంలో స్పందించి వేరుశనగ పంట రైతులను ఆదుకోవాలని కోరినారు. గ్రామీణ ప్రాంత రైతులు అప్పుల్లో పుట్టి అప్పుల్లో పెరుగుతున్నారని గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో విద్యార్థులు యువత పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకొని ఎదగాలని కావలి న్యాయస్థానాల అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే మృదుల తెలిపారు. పట్టణంలోని వెంగళరావు నగర్ ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహులు పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతిని నిర్వహించారు. అలాగే గ్రంథ పాలకుల దినోత్సవం కూడా జరుపుకోవడం ప్రతి సంవత్సరం దీన్ని ఆనవాయితీగా జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి కోర్టు ఏపీపీ మృదుల పాల్గొని గ్రంథాలయ శాస్త్ర పితామహులు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాటాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను తరచుగా గ్రంథాలయాలకు పంపి విజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా ప్రోత్సహించాలని కోరినారు ఈ కార్యక్రమానికి కావలి శాఖ గ్రంథాలయం అధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ అధికారి ఎస్ సునీత స్థానిక సచివాలయం ఉద్యోగులు సుప్రజ మరియు విజయ కళాకారులు అరవలపాటి మాల్యాద్రి శ్రీనివాసులు చదువరులు పాల్గొని గ్రంథాలయశాస్త్ర పితామహులు ఎస్ఆర్ రంగనాథన్‌కు ఘనంగా నివాళులర్పించారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే

విశాలాంధ్ర-కావలి : కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల ప్రకారం జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవము (న్ డి డి) సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ (ర్ ర్ సి) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి, నేషనల్ డీ వార్మింగ్ డే (న్ డి డి) ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్.మల్యాద్రి, జనతా పేట నార్థ్ హెల్త్ సెక్రటరీ ఏమ్.సుహాసిని, ఆశా కార్యకర్త స్వరూప, విశ్వోదయ రెక్టార్ .డి.వినయ కుమార్ రెడ్డి , జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ .వి.సుధాకర్ రెడ్డి అభినందించారు.

ఏపిఎస్ ఆర్టీసి డిపోలో ఎన్ఎంయుఏ ధర్నా

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఏపిఎస్ ఆర్టీసి డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ మంగళ వారం,బుధవారం ధర్నా నిర్వహించారు. ఎన్ఎంయుఏ డిపో సేక్రటరి ఎన్ వి రమణయ్య మాట్లాడుతూ 12,13వ తేది ధర్నాలలో భాగంగా మంగళ వారం రాపూరు డిపో ధర్నాలో ముఖ్య అతిధి గా జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ విచ్చేశారు. ఈధర్నా ను ఉద్దేశించి డిపో సెక్రటరీ ఏ వి రమణయ్య మాట్లాడుచు గవర్నర్ పేట -2 డిపో స్థలాలు లీజుకు ఇవ్వ డం ఆపాలని ఐ ఆర్ ఇవ్వాలని డిఏ లు ఇవ్వాలని పిటిడి ఉద్యోగులకు ప్రమోషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి గ్యారేజి సెక్రటరీ కె. సుధాకర్ మాట్లాడుతూ గ్యారేజిలో అనేక సమస్య లు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చెయ్యాలని కోరినారు. ఈ ధర్నా ను ఉద్దేశించి జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ అర్. సుబ్బయ్య మాట్లాడుతు పిటిడిలో వున్న ఖాళీలు వెంటనే భర్తీ చెయ్యాలని ఉద్యోగులు కు రావలసిన బకాయి లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో

I.P. No.15/2020

బాపతు కొండా రెడ్డి - పిటిషనరు

వర్సెస్

చైర్మన్, సుమిటోమో కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

నోటీసు

టు

R1) చైర్మన్, సుమిటోమో కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, బేసిక్ డివిజన్, S.No.164/C, నాగలక్ష్మి కాంప్లెక్స్, నల్లపాడు రోడ్డు గుంటూరు జిల్లా.

R29) సంగన రామిరెడ్డి S/o నాగి రెడ్డి, వయసు 75 సం.లు వ్యవసాయం కొత్త నాగిరెడ్డి పాలెం గ్రామం, కలిగిరి మండలం, SPSR నెల్లూరు జిల్లా

R44) పల్లూరు అంకయ్య S/o అంకయ్య, వయసు 67 సం.లు వ్యవసాయం అబ్బాసాహెబు పేట గ్రామం, A.S. పేట మండలం, SPSRనెల్లూరు జిల్లా

R46) మతకాల రవి S/o (తెలియదు), వయసు 38సం.లు వ్యవసాయం, అబ్బాసాహెబు పేట గ్రామం, A.S.పేట మండలం, SPSR నెల్లూరు జిల్లా

R47) మంచాల క్రిష్ణా రెడ్డి S/o (తెలియదు). వయసు 42సం.లు వ్యవసాయం, మార్తులవారి పాలెం గ్రామం, కలిగిరి మండలం, SPSR నెల్లూరు జిల్లా

R51) చీమల కర్రెయ్య S/o మాలకొండయ్య, వయసు 62 సం.లు వ్యవసాయం, చీమలవారిపాలెం గ్రామం, కలిగిరి మండలం, SPSR నెల్లూరు జిల్లా అను వారికి

ఈ నెంబరున పిటిషనరు, పై తెలిపిన వారిపై ఐ.పి. పిటిషను దాఖలు చేయగా మీకు పై ఐ.పి. పిటిషనులో నోటీసు నిమిత్తం తే 25-08-2025 దికి వాయిదా వేయబడి వున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు గాని మీ వకీలుద్వారా గాని పై కోర్టులో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షము నందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

(A.ప్రసాద్ రెడ్డి)
పిటిషనరు తరుపు న్యాయవాది, కావలి

సమస్యలను సత్వరం పరిష్కరించండి :ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు : మండలంలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. దానికి తగ్గట్లు అధికారులు అందరూ పనిచేసి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ముఖ్యంగా నూతనంగా ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు త్వరితగతిన పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు..పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి అవసరమైన అంచనాలను తయారు చేయాలని అధికారులు సూచించారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు.. ఈ అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఎంపీడీవో ఎంపీపీ జడ్పిటిసి లు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, ఎంపీపీ ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూయ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

బర్మశాల్ గుంట ఇళ్ళ సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్థానిక రాంజీ నగర్ ఆఫీసులో వైసీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 52వ డివిజన్ ఇన్ చార్జ్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో బర్మాశాల్ గుంట రైల్వే స్థలాల్లో నివసిస్తున్న ప్రజలు కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను చంద్రశేఖర్ రెడ్డికి వివరించారు.బర్మశాల్ గుంట రైల్వే స్థలాల్లో ఉంటున్న తమ నివాసాలను ఈనెల 19వ తేదీ లోపు ఖాళీ చేయాలని రైల్వే వారు తమకు హెచ్చరికలు జారీ చేసి వెళ్లారన్న విషయాన్నిచంద్రశేఖర్ రెడ్డికి వారు తెలియజేశారు. తమ నివాసాలకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ఇళ్లను తొలగిస్తామన్నారు. గతంలో కలెక్టర్ ఇచ్చిన హామీ.. నెరవేరక ముందే రైల్వే వారు ఇలా ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమంటూ చంద్రశేఖర్ రెడ్డి వద్ద వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లితమకు సకాలంలో టిడ్కో ఇల్లు కేటాయించేలాచూడాలని బర్మాశాల్ గుంట ఇళ్ల తొలగింపు సమస్యను.మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రశేఖర్ రెడ్డికి తెలిపారు.ప్రభుత్వంతో మాట్లాడి లబ్ధిదారులకు టిడ్కోగృహాలు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు.

జనసేన పార్టీకి నామినేటెడ్ పదవులు

విశాలాంధ్ర -రాపూరు : వెంకటగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీకి నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం కల్పించినందుకు వెంకటగిరి శాసనసభ్యులకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీకి నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామ కృష్ణకు అలాగే పదవుల కేటా యింపులో సహకరించిన జిల్లా, నియోజకవర్గ నాయకత్వానికి స్థానిక జనసేన నాయకులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ తోట కృష్ణయ్య, జల్లెల్ల రాజేష్, మాలే హరిప్రసాద్, రాపూరు మండల వీర మహిళా అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, గ్రందే సురేష్ బాబు, పామర్తి మస్తాన్, పగడాల వెంకట్ రమణ, స్వామి, మల్లు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-కలువాయి : తెలుగుదేశం పార్టీ ఏడాది సుపరిపాలనలో నేడు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం కలువాయి 19 బూత్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అందుతున్న సంక్షేమ పథకాలు, ఇంటింటికి వెళ్లి సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల టీడీపీ నాయకులు చల్లా రఘురామి రెడ్డి, నరసింహులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనరు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరంలో 60 మందికి ఆపరేషన్లకు రెఫర్

విశాలాంధ్ర - రాపూరు : పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంక టేశ్వర అరవింద్ నేత్రలయ వారి పర్యవేక్షణలో షాదీ మంజలీ ఆవరణలో ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరి శంకర్, సీఈవో సీతారామనాయుడు తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్లుడాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు,సూచనలు ఇచ్చామన్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలలోని ప్రతి మండల కేంద్రాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి సమస్యలతో బాధ పడేవారు ఈ ఉచిత వైద్య శిబిరాల ను ఉపయోగించుకోవాలని సూచించారు.ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలను ఉచితంగా నిర్వహించి 60 మందికి మందులు పంపిణీ 45 మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు, 60 మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ట్రస్ట్ ఎఓ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది దిలీప్, రాపూరు షాదీ మంజిల్ సభ్యులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కళవల్ల నలదలపూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం : మండలంలోని నలదళపూరు, కలవల్ల గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వి. శేషారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ ఆధునిక మెళుకువలు యాంత్రీకరణతో వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడి పెట్టి మార్కెట్‌కు అనువైన పంట రకాలను ఎంచుకొని ఎక్కువ దిగుబడితో ఆదాయం పెంచుకోవచ్చన్నారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు వల్ల ఉపయోగాలు వివరిస్తూ గ్రామంలోని ప్రతి సెంటు భూమి నమోదు చేయించుకోవాలి కోరారు. వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే, వ్యవసాయ యంత్రాల సర్వేలో స్వచ్ఛంధంగా రైతులు పాల్గొవాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయి చరణ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా ఘన నివాళి

విశాలాంధ్ర- రాపూరు : రాపూరులోని గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ పితామహులు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయానికి చేసిన సేవలు గురించి గుర్తు చేసుకోవడం జరిగిందని గ్రంథాలయ అధికారి అంజయ్య అలిశెట్టి తెలిపారు.ఈకార్యక్రమంలోపాఠకులుసిబ్బందివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా కలువాయి సోమశిల రోడ్డు

విశాలాంధ్ర-కలువాయి : చినుకు పడితే చాలు కలువాయి సోమశిల ప్రధాన రహదారి వెంకటరెడ్డిపల్లి జంక్షన్ వద్ద పెద్ద గొయ్య పడి వాహనాలు వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. అకాల వర్షం వల్ల రోడ్ లు బురదమయమై ఆ గుంతలో నీరు చేరి వాహనాలు సైతం ఇరుక్కుపోతున్నాయి.మొన్నటి దాకా భారీ ఇసుక టిప్పర్లు వందల సంఖ్యలో హైవే పై వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. స్పందించాల్సినటువంటి ఆర్ అండ్ బి అధికారులు తమకేమీ పట్టనట్లుగా నిమ్మకనీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల పరమానంద ఆశ్రమం వద్ద కూడా దక్షిణ కాలువ లీకేజీ వల్ల బ్రిడ్జి కూలి భారీగా గుంతపడింది. ఆ గుంతలో వాహలందరులు వెళ్ళి పడి మరి దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చేరిన సంఘటన కూడా ఉంది. తాత్కాలికంగా మట్టి పోసి తాత్కాలిక%శీ%గా రోడ్ వేసి గుంతను అలాగే వదిలేశారు. ఇప్పుడు వెంకటరెడ్డి పల్లి వద్ద ఏర్పడిన ప్రధాన రహదారి భారీ గుంతలతో దర్శనమిస్తున్నాయి. మంగళవారం లోడుతో వెళ్తున్న లారీ గుంతలో ఇరుక్కుపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గుంతలమయమైన ఈ రోడ్ల వల్ల వాహనదారులకు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి కలువాయి సోమశిల ప్రధాన రహదారి గుంతలు లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

జాతీయ నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేత ఆల్బెండజోల్ టాబ్లెట్లను విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జి.సాయికిరణ్ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, ఆశా వర్కర్లు నారాయణమ్మ,కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి

విశాలాంధ్ర-కలువాయి : మండలంలో జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా మంగళ వారం బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్, కలువాయి ఎంపియుపి స్కూల్, శివ సాయి జూనియర్ కాలేజ్‌లో, డాక్టర్లు అన్వార్ బాషా, విజయలక్ష్మి, రమ్యలు, బివిఎన్ఆర్ జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌లు పంపిణి చేసారు. బివిఎన్ఆర్ జెడ్పీ హైస్కూల్లో 823మంది గాను 788 విద్యార్థులకు మాత్రలు,ఎంపీపీ స్కూల్ ల విద్యార్థులకు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మండలంలో 4267మంది పిల్లలకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఎంల్ హెచ్ పి లు, హెల్త్ లిస్టులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

181 పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

విశాలాంధ్ర -రాపూరు : మండలంలోని 181, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 1సం. నుండి 19 సంవత్సరాల వయస్సు గల 11617 మందికి గాను11386 మందికి ఆల్బెండజోలు 400ఎంజి మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి పి.భవాని ఆధ్వర్యంలో మండలంలోని వైద్యాధికారులైన డాక్టర్ ప్రమీల రాజకుమారి, డాక్టర్ సూర్య ధర్మేంద్ర, డాక్టర్ భాను, డాక్టర్ సుదర్శనం పర్యవేక్షణలో నిర్వహించారు. రాపూరులోని బాలికల గురుకుల పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి షేక్ జీలాని భాషా ,ఎంపిడిఓ కార్యాలయంలోని ఈఓపిఆర్‌డి బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు. మండలంలో 98% కార్యక్రమం విజయవంతమైనట్లు, మిగిలినవారికి ఈనెల 20వ తేదీన జరుగు ఎంఓపి అప్ రౌండ్‌లో మింగిచడం జరుగుతుందని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు ప్రమీల రాజకుమారి తెలిపారు.

నేడు పొదలకూరులో విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర-కలువాయి:మండలంలోని ప్రజలు విద్యుత్ సమస్యల పట్ల పొదలకూరులో బుధవారం విద్యుత్ కార్యాల యంలో మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5.30 వరకూ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులు విద్యుత్ అదాలత్‌లో ఇచ్చి పరిష్కరించు కోవచ్చని, కలువాయి ఇన్చార్జి ఏఈ జై యకుమార్ తెలిపారు.

కరేడులో భూసేకరణతో రైతులకు అన్యాయం

విశాలాంధ్ర-కందుకూరు : కరేడు భూసేకరణ జరుగుతున్న ఈ పరిస్థితులలో కరేడు భూమి తీసుకోబోతున్న విశ్వేశ్వర్ రెడ్డి తాలూకా కార్పొరేట్ చరిత్ర అలాగే భూసేకరణ జరిగితే సన్న చిన్న కారు రైతులు రైతు కూలీలు ఎలా నష్టపోతారు అన్నదానిమీద నివేదిక ఇవ్వడం జరిగిందిమేము ఇచ్చిన నివేదికలో పచ్చని పంట పొలాలను ఎన్నో అవినీతి ఆరోపణలు ప్రభుత్వాలను ద్వారా ఎదిగిన విశ్వేశ్వర్ రెడ్డి లాంటి పారిశ్రామిక వేత్తలకు భూములు ఇస్తే రైతులు ఎలా ఇబ్బంది పడతారో తెలుసన్నారు. వ్యవసాయం లాబసాటిగా ఉన్న ప్రాంతం ఎలా నష్టపోతుందో అన్న సమాచారంతో కూడిన నివేదిక నిచ్చారు భూసేకరణ జరిగితే ఎకరా అరకరా ఉన్న సన్న చిన్న కారు రైతులు, కౌలు రైతులు, ఉపాధి కోల్పోతారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలో ఎలాంటి ప్రస్తావన లేని పరిస్థితులలో ఒక చార్టెడ్ అకౌంటెంట్‌గా అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ గా నివేదిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నీతి మహేశ్వరరావు మహిళా కన్వీనర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఎన్నికల్లో వడ్డెరలకు ఇచ్చిన హామీలను, కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని, ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.దయాకర్, జిల్లా అధ్యక్షులు కే.వెంకటేష్ కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరలు మట్టిపని, క్వారీలలో, గుట్టలలో, కొండలు, బండలు పగలగొట్టడం తదితర చేతివృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఈ వృత్తుల ద్వారా 50 సంవత్సరాలకే వడ్డెరలు వృద్ధాప్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ వడ్డెరలకు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్లు ఇస్తామని, క్వారీలలో, గుట్టలలో తగు సముచిత స్థానం కల్పిస్తామని కూటమి ప్రభుత్వ నాయకులు గతంలో హామీ ఇచ్చారని తెలిపారు. అ హామీలను నేడు నెరవేర్చడంలో, ప్రభుత్వం నీరు కారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ వడ్డరులపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఆ దాడులను అరికట్టేలా, తమకు సామాజిక రక్షణ చట్టం కల్పించాలని కోరారు. తమ వడ్డెరలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చేల తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో "నేషనల్ డివార్మింగ్ డే"

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని అన్నిప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలు, జూనియర్ కళాశాలలో మంగళవారం నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నులిపురుగులనివారణ మాత్రల పంపిణీని రాష్ట్ర పరిశీలకుడు రామమోహన్ తనిఖీచేశాడు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రామకృష్ణ, జహరిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఎంపీహెచ్ ఇఓలు, సూపర్వైజర్లు ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఎల్‌పిహెచ్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామ్యం- నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యాంగం ప్రసాదించిన ఓటు సమానత్వపు హక్కు చోరీకి గురవుతుందని కాంగ్రెస్ పార్టీ అధినేత లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపిస్తే, ప్రశ్నిస్తే అరెస్టుచేయడం అప్రజాస్వామికమని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శాంతియుతంగా 300 మంది ఎంపీలతో కలిసి నిరసన తెలియజేస్తే అరెస్టు చేయడం చీకటి రోజులన్నారు. మంగళవారం ఇందిరా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎలక్షన్ కమిషన్ బిజెపి జేబు సంస్థగా మారిందని విమర్శించారు. అక్రమ పద్ధతిలో దొంగ ఓట్ల ద్వారా గెలవడం బిజెపికి అలవాటుగా మారిందన్నారు. ఎంపిక ప్రక్రియలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌ను పక్కన పెట్టారన్నారు. బిజెపి ఇష్టానుసారంగా రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేయడానికి పూనుకుందని కిరణ్ కుమార్ రెడ్డి ఆక్షేపించారు. ఇక నెల్లూరు జిల్లా విషయంలో సర్వేపల్లి నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. 30 కిలోమీటర్ల దూరంలోని గూడూరును తిరుపతి జిల్లా కింద, కందుకూరును నెల్లూరు జిల్లాలో చేర్చడం, ఒంటెత్తు పోకడలతో ప్రజలను అస్తవ్యస్తలకు గురి చేశారన్నారు. ప్రస్తుతం నెల్లూరుని ఆనుకుని ఉన్న సర్వేపల్లిని గూడూరు జిల్లా కింద చేర్చుతామని అనేక పత్రికలలో వచ్చినవార్తతో ప్రజల్లో అయోమయం నెలకొందని ఎట్టి పరిస్థితుల్లో సర్వేపల్లి నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కే సంజయ్ కుమార్. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్, సర్వేపల్లి కోఆర్డినేటర్ హరి, అడ్వకేట్ సుధీర్, రూరల్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ధనుంజయ్, మైనారిటీ నాయకులు అల్లావుద్దీన్ ఇర్ఫాన్ ఓబిసి నరేష్, మైనారిటీ రెహమాన్ సేవాదళ్ సుజాత, హనీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం పై పూజిత రెడ్డి వ్యాఖ్యలు విచారకరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఓర్వలేని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు కాకాని పూజిత రెడ్డి వ్యాఖ్యలు చేయడం విచారకరమని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూసర్వేపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె వైసిపి మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితురాలై మీడియా సమావేశం పెట్టి కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి, మహిళల గురించి ,రాఖీ పండుగ గురించి మాట్లాడడం జరిగిందన్నారు. వీటన్నిటికీ కూడా ప్రభుత్వం ఎప్పుడు కూడా సమాధానం చెప్పడానికి సిద్ధంగానే ఉందన్నారు. పూజిత రెడ్డి సూపర్ సిక్స్ ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే దాదాపుగా ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని చెప్పడం దానికి ఇంకా మూడు రోజులు సమయం ఉందన్నారు. ప్రతి పథకానికి కూడా కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి దాని అనుసరించి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న విషయం తెలుసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఏడాదికిమూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పడం జరిగిందని దానిని కూడా ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో అక్రమ మైనింగ్ ,అక్రమ గ్రావెల్ భూముల ఆక్రమణలు రైతులు దగ్గర నుండి ఆయన కొనుగోలు చేసి ,ఐపి పెట్టిన వారిని రక్షించడంలో సిద్ధహస్తుడు మీ తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కాబట్టే ఆయన అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మీరు గంజాయి వనాలను పెంచితే, మా కూటమి ప్రభుత్వంలో నేడు స్వచ్ఛమైన తులసివనాలను పెంచుతూ యువత భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని వారందరిలో దేశభక్తిని నింపే విధంగా వారందరూ సమాజానికి ఉపయోగపడే విధంగా ఆ యువతని ,ఆ గంజాయి మత్తులో నుంచి బయటికి తీసుకువచ్చే విధంగా నడిపిస్తుంది కూటమి ప్రభుత్వం అని తెలిపారు. నేడు మీకు మీ పార్టీ కార్యకర్తలకి నాయకులకి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదని, పథకాల గురించి మాట్లాడే అర్హత అసలు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమినేని వాణి భవాని నాయుడు పోట్లూరు సుబ్ర హ్మణ్యం సందురి శ్రీహరి పాల్గొన్నారు .

ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు : అఖిల భారత విద్యార్థి సంఘం 90 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక టిఆర్ఎస్ జూనియర్ కళాశాల వద్ద కందుకూర్ నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ మెండ హర్ష ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెండ హర్ష మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన లక్నో నగరంలో ఆవిర్భావించిన ఏఐఎస్ఎఫ్ గత 90 ఏళ్లుగా విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎప్పటికప్పుడు విద్యారంగంలో వస్తున్న మార్పులకు విద్యార్థులకు ఉపయోగపడే విద్యా చట్టాలు తీసుకురావడంలో ప్రభుత్వాలపై పోరాడుతూ హాస్టల్ విద్యార్థి సంస్థల పైన నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వాలు విద్యారంగంలో అనేక మార్పు తీసుకొస్తూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని అందు వలన అనేక ప్రైవేటు విద్య సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ర్యాంకులు రావడం లేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తేజ, మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర-కలువాయి : నూతన రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తిరుపతి జిల్లాకి విచ్చేసిన సందర్భంగా మంగళవారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో ర్యాలీలో కలువాయి మండల బిజెపి నాయకులు దండు పెంచలయ్య (డి పి),కిరణ్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, శివాజీ, చౌదరి పాల్గొన్నారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : వరి సాగులో యాజమాన్య పద్ధతులు రైతులు పాటించడం వల్ల అధిక దిగుబడును సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి తెలిపారు. మంగళవారం వల్లూరు పంచాయతీ బండ్ల పాలెంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను వారు సాగు చేస్తున్న పంట పొలాల్లో ఉన్న లోపాలను వారికి చూపించారు. సమగ్ర సస్యరక్షణ, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించడం జరిగింది. సేంద్రియ పద్ధతులను అవలంబించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడమే కాకుండా మేలైన ఉత్పత్తులను సాధించవచ్చన్నారు. లింగాకర్షక బుట్టలు, ట్రైకో కార్డ్స్ జిగురు అట్టలను వరి పొలంలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సంఘం మండల అధ్యక్షులు పల్లికొండ సీనయ్య, వల్లూరు రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులైన శశి, ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి మద్దతుగా నిలుస్తున్న యువత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్సిపి ఆఫీసులోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీపర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మద్దతుగా15వ డివిజన్ యూత్ లోకేష్,అజయ్,గుణవంత్ ఆధ్వర్యంలో 100 మందియువత వైసీపీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలోయువతకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేసిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎందుకు వదులు కున్నామా అని వేదన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న ప్రజల ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి కి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగానే పెద్ద ఎత్తున ప్రజలు వైసీపీకి.చేరువవుతున్నారు. ఈ కార్యక్రమంలో యువత సాయి, బాను, సాగర్, బాషా, సుకేష్, సుధీర్, విశ్వ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332